క్లుప్తంగా

మహా కుంభాభిషేకం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

దెందులూరు: మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం మహా కుంభాభిషేకం జరిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త కలపాల చంద్రశేఖర్ బుజ్జి దంపతులు స్వామివారులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా కుంభాభిషేకంలో పాల్గొన్నారు. ఉదయం కుంభారాధన, భక్త హోమం, పూర్ణాహుతి, శాంతి కల్యాణం నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి మహా కుంభాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



వైఎస్సార్ సీపీ నేత బుజ్జి ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: గ్రామాల అభివృద్ధిలో, ప్రజలకు అవసరమైన సేవల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ముందుండాలని మాజీ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపునిచ్చారు. గురువారం మాజీ ఎంపీపీ కాశీ అన్నపూర్ణ కుమారుడు వైఎస్సార నిమ్మల బుజ్జి ఆధ్వర్యంలో అడవికొలను గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను వాసుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, నాయకులు పాపోలు సుబ్బారావు, ఎంపీటీసీ మజ్జి శ్రీను తదితరులున్నారు.

క్వాలిటీ కంట్రోల్ అధికారులు రోడ్డు తనిఖీలు



రోడ్డు తనిఖీ చేస్తున్న అధికారులు

దెందులూరు: క్వాలిటీ కంట్రోల్ అధికారులు గురువారం మండలంలో ఇటీవల వేసిన రోడ్లను పలుచోట్ల తవ్వి నాణ్యత ప్రమాణాలను పరిశీలించి నమోదు చేశారు. క్వాలిటీ కంట్రోల్ జేఈ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. వారి వెంట దెందులూరు మండలం పంచాయతీరాజ్ ఏఈ చౌదరి ఉన్నారు.

కార్మికులకు చట్టాలపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే.రత్న ప్రసాద్

దెందులూరు: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. రత్న ప్రసాద్ ముప్పవరం గ్రామంలోని నాగ హనుమాన్ సాల్వెంట్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా కార్మికులకు, అసంఘటిత కార్మికులకు కార్మిక చట్టాలపైన అవగాహన కలిగించడం జరిగిందని, కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాయన్నారు.

గుడికెళ్లాలంటేనే భయంగా ఉంది

భీమడోలు: కూటమి ప్రభుత్వంలో భక్తులు దేవుని ఆలయాలకు వెళ్లాలంటేనే భయపడిపోతున్నారని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ అన్నారు. భీమడోలులో గురువారం ఆయన ఓ పత్రికా ప్రకటనను విడుదల చేశారు. సింహాచలం దేవాలయంలో కూటమి ప్రభుత్వం నిర్మించిన గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందారని, గోడ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలకు త్రిలోదకాలివ్వడంతో నిర్మించిన కొద్ది రోజులకే కూలిపోయిందన్నారు. విజయవాడలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయంలో కృష్ణానదికి నిర్మించిన రిటైనింగ్ వాల్ వల్ల విజయవాడకు వచ్చిన వరదల్లో చెక్కు చెదరలేదన్నారు. ఆ ప్రాంత ప్రజలను ఆదుకుందన్నారు. ఈ ప్రభుత్వంలో దేవుని దర్శనాలకు వెళ్లే భక్తులు దేవుని దర్శించుకోకుండానే వైకుంఠానికి వెళ్తున్నారన్నారు.

కార్మికుల సమైక్య పోరాటాలతోనే హక్కుల సాధన

దెందులూరు, ఉంగుటూరులో ఘనంగా మే డే వేడుకలు



పార్టీ కార్యాలయంలో మేడే కార్యక్రమంలో పాల్గొన్న వాసుబాబు, పార్టీనేతలు



భీమడోలులో ర్యాలీ చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



పెదవేగిలో మేడే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



నారాయణపురంలో మేడే వేడుకలు

గణపవరం: తమ సమస్యల సాధనకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అప్పుడే కార్మికుల సమస్యలను పాలకులు గుర్తిస్తారని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు పుప్పాల వాసుబాబు అన్నారు. మేడే సందర్భంగా వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ టీయుసి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ నిర్వహించారు. ఈసందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ శ్రమజీవులంతా కార్మిక దినోత్సవం సందర్భంగా ఆర్థిక పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న లక్షలాదిమంది కార్మికులకు ఏవిధమైన సామాజిక భద్రత లేదన్నారు. వారి హక్కుల కోసం అసంఘటిత రంగంలోని కార్మికులంతా సమైక్యపోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీయుసి నియోజకవర్గ కన్వీనర్ పానుకుమాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌లు సంకు సత్యకుమార్, మరడ మంగారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటి సభ్యులు నడింపల్లి సోమరాజు, ఎలిశెట్టి పాపారావుబాబ్జి, పార్టీ నాయకులు బత్తి సాయి తేజ, తెనాలి సునీల్, వెల్లంకి నరేష్, కిలారి రవిబాబు, కామిల్‌జమ, సంకు శ్రీనివాసరావు, శెట్టి రాజా పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కార్మికుల హక్కులను కాలరాస్తే సహించబోం

భీమడోలు: కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తే సహించేది లేదని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఆర్.లింగరాజు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని మే డేను గురువారం బీమడోలు, గుండుగొలను, పూళ్ల, అర్జావారిగూడెం తదితర ప్రాంతాల్లో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు కె.వెంకటేశ్వరరావు, బెండి శ్రీనివాస్, త్రిమూర్తులు, ముప్పిరిశెట్టి పానకాలు, కె.స్వర్ణకుమారి, గేదెల మోహన్, భారతి, నయోమి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నో త్యాగాల ఫలితమే మేడే

పెదవేగి : మండలంలో 139వ మే డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ సీఐటియు ఆధ్వర్యంలో పెదవేగి మండలంలో విజయరాయి, పెదవేగి మార్కెట్ యార్డవద్ద జెండా ఆవిష్కరణలు జరిగాయి. జిల్లా నాయకులు దుర్గారావు, ఏ శ్యామల రాణి, పి ప్రసాద్‌లు మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలితంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా నే కార్మికుల పోరాటంతో రక్తంలో తడిసిన ఎర్రగుడ్డ కార్మికుల ఎర్ర జెండాగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు, పంచాయతీ కార్మికులు, బిల్డింగ్ కార్మికులు అంగన్‌వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు , మార్కెట్ యార్డ్ కార్మికుల నాయకులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

దెందులూరు: కార్మికుల హక్కులను కాలరాశి నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అన్నారు. గురువారం పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాల్లో మేడే వేడుకలు ఆయన ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సమ్మె బందులో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధి శ్రామికుల హక్కుల పరిరక్షించాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసే హక్కు మోదీకి ఎక్కడిదని ప్రశ్నించారు. కార్మిక చట్టాలను రద్దు చేసే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికులను కట్టు బానిసలుగా మార్చాలన్న దుర్మార్గపు ఆలోచనతో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న ఉగ్రవాదాన్ని అరికట్టాలన్నారు. మేడే ఉద్యమ స్ఫూర్తితో కార్మిక సమస్యలను పరిష్కరించుకోవాలని నాయకులు సూచించారు. మూడు గ్రామాల్లో ఎస్ శ్రీనివాస్, బీ రాజు, ఏసుబాబు, ఏడి నాగేంద్ర, గోపాల్, శామ్యూల్, సిహెచ్ యాని , ఎస్ఎస్ కట్ట , ఎం రమేష్ ,ఆశ కార్యకర్తలు, ఉపాధి శ్రామికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతో సమస్యల పరిష్కారం

ఉంగుటూరు: పనిగంటలు, ఓటు హక్కులు, ఇతర అనేక కార్మిక చట్టాలు రూపొందటానికి ప్రపంచంలో కార్మిక వర్గం చేసిన పోరాటాలే కారణమని మేడే చాటి చెప్పిందని పలువురు వక్తలు తెలియజేశారు. మేడే సందర్భంగా నారాయణపురం గ్రామంలో భగత్ సింగు బిల్డింగ్ వర్కర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి తోపాటు మాజీ ఉపసర్పంచి అడపా శ్రీనివాసరావు, ఎంపీటీసీ చాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు, వార్డు సభ్యుడు ఆశీర్వాదం, రాజారావు, టివిఆర్, యూనియన్ సభ్యులు హాజరయ్యారు. చేబ్రోలులో అభ్యుదయ బిల్డింగు వర్కుర్సు యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన జెండాను ఎగురవేశారు. సిఐటియు కార్మికులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం

భీమడోలు: ఉంగుటూరు నియోజకవర్గంలో భీమడోలు మండల కమిటీని కేంద్ర కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో ప్రకటించింది. భీమడోలు మండలంలో వైఎస్సార్ నేతలకు నియోజకవర్గ స్థాయిలో కీలక పదవులు వరించాయి. ఆవిర్భావం నుంచి వెన్నుదన్నుగా ఉన్న ఏడుగురు నేతలను గుర్తించి వారికి పార్టీ సముచిత స్థానం కల్పించింది. కూటమి ప్రభుత్వంలో వారంతా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పార్టీ శ్రేణులకు భరోసా కల్పిస్తున్నారు. అలాంటి నేతలను గుర్తించి ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, పార్టీ పొలిటికల్ అడ్వైజర్ పుప్పాల వాసుబాబు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కీలక పదవులను సిఫారసు చేసారు. ఈ నేపథ్యంలో వారికి పదవులు వరించడంతో నియోజకవర్గంలోని వైసీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నారు. ఉంగుటూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా భీమడోలుకు చెందిన తుమ్మగుంట రంగారావుకు పదవి వరించింది. ఇప్పటికే మండల, జిల్లా స్థాయిలో పలు పదవులు చేపట్టి వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షుడిగా వడ్లపట్లకు చెందిన రామిశెట్టి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆర్టీఐ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా పోలసానిపల్లికి మాజీ ఉపసర్పంచ్ అంబటి నాగేంద్రప్రసాద్ నియమితులయ్యారు. ఆయన భార్య అంబటి దేవి ఎంపీటీసీగా పని చేస్తున్నారు. గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా భీమడోలుకు చెందిన చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్‌సింగ్ నియమితులయ్యారు. వారు పార్టీలో ముఖ్య నేతలుగా వ్యవహరిస్తున్నారు. భీమడోలుకు చెందిన మాజీ ఆర్‌బీకే మండల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణకు నియోజకవర్గ స్థాయి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఐటీ విభాగం నియోజకవర్గ స్థాయి అధ్యక్షునిగా సూరప్పగూడెం పంచాయతీ శివారు పాతూరుకు చెందిన చిట్టూరి సాయి కృష్ణ నియమితులయ్యారు. అంబర్‌పేటకు చెందిన కోఆప్షన్ సభ్యుడు ఎస్. ఆజామ్‌కు నియోజవర్గ స్థాయి పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన మండల పరిషత్ సమావేశంలో తన దైన శైలిలో సమస్యలను అధికారులకు తీసుకుని వెళ్లి పరిష్కరించే దిశగా పని చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో కీలక పదవులు పొందిన వారిని వైసీపీ మండల, గ్రామ స్థాయి నేతలు అభినందిస్తున్నారు.

ఉంగుటూరు మండలం కమిటీ నియామకం

ఉంగుటూరు: మండలంలోని చేబ్రోలుకు చెందిన యెలిశెట్టిపాపారావుబాబ్జి (సొసైటీ మాజీ అధ్యక్షులు)కి రాష్ట్ర స్థాయి వైఎస్సార్ సీపీ బూత్ వింగు కన్వీనర్ పదవి లభించింది. ఇంతకు ముందు ఎన్నికల సమయంలో నియోజకవర్గస్థాయి ఏజెంటుగా కూడా పనిచేశారు. ఎంపీపీగా పనిచేస్తున్న గంటా శ్రీ లక్ష్మి (ఉంగుటూరు)కి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మహిళావిభాగం అధ్యక్షురాలుగా, తమ్మిన శ్రీనువాసరావు(యర్రమిల్లిపాడు సర్పంచి) రైతు విభాగం అధ్యక్షుడిగా ,వీవర్సు విబాగం అధ్యక్షుడుగా బండారు నాగరాజు(నారాయణపురం, ఎంపీటీసీ సి ఛాంబర్ మండల అధ్యక్షుడు), కళాకారుల విభాగం అధ్యక్షుడుగాచోడవరుపు నారాయణరావు (రావులపర్రు), ట్రేడ్ యూనియన్ నాయకులగా పునుకుపాటి బాబ్జి (కంసాలిగుంట) ,పార్టీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్ (వెంకటకృష్ణా పురం), వికలాంగుల విబాగం అధ్యక్షుడుగా కోనే సత్యనారాయణ(కైకరం), సోషల్ మీడియా నియోజకర్గ అధ్యక్షులు బూదిన నాగబాబు(చేబ్రోలు) లు ఎంపిక అయ్యారు. పార్టీ కార్యకర్తలు పలువురు అభినందనలు తెలుపుతున్నారు. నూతన ఉత్సాహంతో పదవులు బించిన నాయకులు పనిచేస్తామని చెబుతున్నారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే పుప్పాలవాసుబాబుకు, పార్టీ అధినేత జగన్ మోహనరెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు



విద్యార్థులతో కథలు చెప్పిస్తున్న గ్రంథాలయాధికారి రాంబాబు




భీమడోలులో చిన్నారులకు మజ్జిగను అందజేస్తున్న దృశ్యం

దెందులూరు: ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు పరిశీలన నిరంతర సాధన క్రమశిక్షణ సత్ప్రవర్తనతో విద్యాబుద్ధులు నేర్చుకోవాలని పోతునూరు గ్రంథాల అధికారి రాంబాబు అన్నారు. గురువారం పోతునూరు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా ఆయన విద్యార్థులతో విద్యార్థులకు పాటలు కథలు చెప్పించారు. అనంతరం గ్రంథాలయాలు పేపర్లు పుస్తకాల ఉపయోగాలు భవిష్యత్తు పై సుదీర్ఘంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో విద్యార్థులను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచుతూ గ్రంథాలయ సంస్థ కల్పిస్తున్న వేసవి శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా పంపించేలా చూడాలని గ్రంథాల అధికారి కోరారు.

వేసవిలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

భీమడోలు: వేసవిలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలువురు వక్తలు తెలిపారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన తరగతులు నాల్గవ రోజైన గురువారం ఉల్లాస భరిత వాతావరణంలో ఘనంగా సాగాయి. భీమడోలు శాఖా గ్రంథాలయం పరిధిలోని భీమడోలు నెం.1 పాఠశాల వద్ద గ్రంథపాలకుడు కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు అధిక సంఖ్యలో పాల్గొని నీతి కథలు, పుస్తక పఠనం చేసారు. గణితంలో మెలకువలు, జీకే వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథపాలకుడు జి.నాగమణి, విద్యార్థులు, సంఘం ప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ఏసుప్రభు తిరుహృదయ మహోత్సవాలు



మాట్లాడుతున్న ఏలూరు ఆర్‌సీఎం పీఠాధిపతి డాక్టరు పాలిమేర జయరావు

పెదపాడు: ఏసు ప్రభు తిరుహృదయ మహోత్సవాలలో దివ్యపూజ బలి అర్పించడం సంతోషంగా ఉందని ఆర్‌సీఎం ఏలూరు పీఠాధిపతి డాక్టరు పాలిమేర జయరావు అన్నారు. గురువారం స్థానిక ఆర్‌సీఎం చర్చిలో పాధర్ పి మిల్కియార్ అధ్యక్షతన దివ్యబలిపూజ జరిగింది. ఉత్సవాలకు విచ్చేసిన పీఠాధిపతి జయరావుకు పెదపాడు ఆర్‌సీఎం సంఘ పెద్దలు కమిటీ సభ్యులు యూత్ సభ్యులు మర్యాదల సభ్యులు, సిస్టర్లు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

గ్రామంలో బారీ ఊరేగింపు

పాధర్ పి మిల్కియార్ సంఘ పెద్దలు ఆధ్వర్యంలో యేసు తిరుహృదయ స్వరూపంతో అన్ని పుర వీధుల్లో బారీ ఊరేగింపు నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ ఉత్సవాల్లో పాల్గొని ఫాదర్ సంఘస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదానంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గణపవరం: గణపవరం మండలం వరదరాజపురం విద్యుత్ సబ్‌స్టేషన్, పాత, కొత్త విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఈనెల 2వతేదీ శుక్రవారం వరదరాజపురం, వెలగపల్లి, జల్లికొమ్మర, కొత్తపల్లి, ముగ్గుళ్ల, అర్ధవరం, వాకపల్లి, వీరేశ్వరపురం గ్రామాలలో ఉదయం 7గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తాడేపల్లిగూడెం డివిజన్ విద్యుత్ ఈఈ నర్సింహమూర్తి తెలిపారు.

భీమడోలు...

భీమడోలు సెక్షన్ పరిధిలో అంబర్‌పేట సబ్‌స్టేషన్ పరిధిలోని లైన్ల మరమ్మతులు, మొక్కలు కటింగ్ చేపడుతున్నందున ఈనెల 2వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భీమడోలు ఏఈ శివాజీ గురువారం రాత్రి తెలిపారు. అంబర్‌పేట సబ్ స్టేషన్ పరిధిలో అంబర్‌పేట, కంద్రిక, వడ్లపట్ల, అన్నేవారిగూడెం ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు మండలం పోణంగి సబ్ స్టేషన్ పరిధిలో లైన్ల వార్షిక మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏలూరు డివిజన్ ఈఈ కేఎం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

మెరిట్ విద్యార్థులకు సత్కారం



భీమడోలులో మానస విద్యార్థికి మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

భీమడోలు: పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన 11 మంది విద్యార్థులను గురువారం భీమడోలులో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు చేతులమీదుగా వారికి నగదు ప్రోత్సాహకం అందజేశారు. మానవత సంస్థ మండల కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మానస స్కూల్ విద్యార్థి రామిశెట్టి నాగమణికంఠ 592 మార్కులు సాధించిన నేపథ్యంలో ఈ కార్యక్రమంలో సన్మానించినట్టు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మేడే సందర్భంగా రిక్షా కార్మికులకు బియ్యం, వంట సామగ్రి, పేదలకు నూతన వస్త్రాలను బహూకరించారు.

మానసిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలపై ఆరా



ఆశ్రంలో మానసిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న రత్నప్రసాద్

ఏలూరు (టూటౌన్) : ఆశ్రం హాస్పిటల్‌లోని మానసిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న మానసిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుతోన్న సౌకర్యాలపై ఆరా తీస్తున్నట్టు చెప్పారు. ఆశ్రం ఆస్పత్రిలోని మానసిక ఆరోగ్య కేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశ్రం సీఈఓ హనుమంతరావు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దెందులూరు ఎంఈఓ–1 ఉన్నట్టా.. లేనట్టా

- 200 మంది ఉపాధ్యాయుల విధులు ప్రశ్నార్థకం
- జిల్లా కలెక్టర్ జోక్యం అనివార్యం



దెందులూరు ఎంఈఓ కార్యాలయం

దెందులూరు: దెందులూరు ఎంఈఓ పోస్టు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతుంది. దీంతో దెందులూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న 200 మంది పైగా ఉపాధ్యాయుల విద్య నిర్వహణ ప్రశ్నార్థకం ఆందోళనకరంగా మారింది. దెందులూరు మండలానికి ఎంఈఓ 1గాఏవీ ఎస్ వి ప్రసాద్ ఉన్నారు. ఆయన ఈ నెల 10న సెలవు పెట్టారు. ఎంఈఓ 1 మండలంలో ఉపాధ్యాయుల జీతాలు సర్వీస్ రిజిస్టర్ ఇతర పనులకు సంతకాలు చేయవలసి ఉంది. అవసరాన్ని గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారిని వెంకట లక్ష్మమ్మ దెందులూరు మండలానికి ఎంఈఓ 1 గా చింతలపూడి ఎంఈఓ రామారావును ఇన్‌చార్జి ఎంఈఓగా నియమిస్తూ లికిత పూర్వక ఆదేశాలు జారీ చేశారు. చింతలపూడి ఎంఈఓ రామారావు నన్ను నియమించలేదు నేను జాయిన్ అవ్వలేదు అంటూ వివరణ ఇస్తున్నారు. దెందులూరు మండలంలో 17 గ్రామపంచాయతీలో 200 మంది పైగా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి నెలవారి జీతాలు, బిల్లులు, సర్వీస్ రిజిస్టర్, ఇతర విధి నిర్వహణకు సంబంధించి సంతకాలు చేయాల్సి ఉంది. ఒకవైపు జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించామని చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ జోక్యంచేసుకుని దెందులూరు ఎంఈఓ 1 నియామకం విషయం త్వరగా నియమించవలసిందిగా మండలంలో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



పెదపాడు శాఖా గ్రంథాలయంలో గాంధీ జీవిత చరిత్రను వివరిస్తున్న వక్తలు

పెదపాడు: ప్రముఖుల జీవిత కథలను చదవడం ద్వారా పిల్లల్లో క్రమశిక్షణ అలవడుతుందని గ్రంథ పాలకుడు డీ జాన్‌బాబు తెలిపారు. పెదపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నాల్గవరోజు నిర్వహించారు. సందర్భంగా గాంధీ గొప్ప తనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అనంతరం పరమానందయ్య శిష్యుల కథలోని కాలువ దాటుట అనే కథను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు నాట్యంపై శిక్షణ అందించారు. ఈకార్యక్రమంలో బెహారా శివ పార్వతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అల్పాహారం అందించారు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గురునాథరావు నియామకం హర్షణీయం

జంగారెడ్డిగూడెం: మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావును నియమించడం పట్ల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం జంగారెడ్డిగూడెం పాత బస్టాండ్ వద్ద జెట్టి గురునాథరావును తన కార్యాలయంలో వారు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జెట్టిని సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు జిల్లా పరిధిలో జెట్టి గురునాథరావు సేవలు ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. జెట్టి నిబద్ధతను గుర్తించి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి వారికి పదవి ఇవ్వటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కల ధర్మరాజు, ఓరుగంటి నాగేంద్ర కుమార్, చలమాల శ్రీనివాస్, తాడేపల్లి ఉమాదేవి, కొయ్యే లీలాధర్ రెడ్డి, వెంప లివింగ్‌స్టన్, కుచ్చు రవి, వీరవెల్లి సోమేశ్వరరావు, తేడా మహేష్, కాటం ప్రసాద్, కాటం డేవిడ్, రామారావు, ఉమర్ మహమ్మద్, పిండి రాము, ఏలూరు ఫణికుమార్, కుమారి, కత్తి వసంతు, సతీష్, జమీరు, దున్న శివ, దిరిసిపోము సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

జాలిపూడిలో అమ్మవార్లకు స్వాగతం

దెందులూరు: ఏలూరు రూరల్ మండలం జాలిపూడి గ్రామంలో 45 రోజుల జాతర భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గురువారం గణాచార్లను వీధివీధినా ఇంటింటా భక్తులు ఆహ్వానించారు. కాళ్లకు జలాభిషేకం చేసి హారతులిచ్చి స్వాగతం పలికారు. జాలిపూడి జాతర ఉత్సవ కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ దాసరి నాగమల్లేశ్వరి, బుజ్జి, నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.